بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih vth 02.09.2016 (Telugu)**

**సభకు హజ్ స్థాయి గలదని మనము చెప్పము. సభ ఒక ప్రార్థన కాదు. కాని ఆధ్యాత్మికతలో ప్రగతి చెందుటకు జారీ చేయబడిన శిక్షణ శిబిరం అని తప్పక అనవచ్చును. ఇందులో మనము దుర్భాష, దూషణలు, అసభ్య, వృథా మాటలు మాట్లాడినచో, కథలు వినిపించడం మొదలు పెట్టినచో ఉద్దేశము పూర్తి కాదు. ఇందులో మనము ఈ విషయములన్నిటి నుండి దూరముండవలెను. మనము వృథా మాటలతో దూరమున్నచో, వృథా సంభాషణతో దూరమున్నచో నిశ్చయముగా ఒక ప్రశాంతమైన, శాంతియుత, పుణ్యములను వ్యాపింపజేయు వాతావరణము ఏర్పడును. తద్వారా సభ ఉద్దేశము పూర్తి అగును.**

*హజ్రత్ అమీరుల్ ముఃమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 02.09.2016 తేదిన కార్ల్స్‌రూయె - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈనాడు నుండి మూడు రోజుల వరకు అహ్మదియ్య జమాఅత్ జర్మనీ వార్షిక సభ నిర్వహించబడుటకు అనుగ్రహము లభించుచున్నది. ఈ జుమాతోనే వార్షిక సభ ప్రారంభమగుచున్నది. జమాఅత్ సభ్యుల సంస్కరణ కొరకు అల్లాహ్ తఆలా ఆదేశముతో వార్షిక సభ నిర్వహణ పునాదిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వేసిరి. ఆ మొదటి సభకు ఈ సంవత్సరం 125 సం॥లు పూర్తి అగుచున్నవి. ఖాదియాన్ అను ఒక చిన్న పట్టణములో ఆ సభ జరిగెను. మస్జిద్‌లోని ఒక భాగములో 75 మంది తమలో పవిత్ర మార్పులు కలిగించుకొనుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు సహాయకులుగా మారుచు ప్రపంచ సంస్కరణ, ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుటకు చేసిన ప్రతిజ్ఞ ఫలితమును నేడు మనము చూచుచున్నాము. అల్లాహ్ తఆలా వీరి కార్యము, వీరి ఉద్దేశములలో ఎలాంటి శుభము కలిగించినాడనగా నేడు జర్మనీలో అహ్మదియ్య జమాఅత్ ఇక్కడి పెద్ద పెద్ద భవన సముదాయులలోని ఒక సంపూర్ణ, విశాల భవనమును తీసుకొని పెద్ద విస్తీర్ణములో తమ సభ నిర్వహించుచున్నది. ఖాదియాన్ వంటి చిన్న పట్టణపు సభలలో అల్లాహ్ తఆలా ఎంత శుభము కలిగించినాడనగా నేడు అదే తరహాలో ప్రపంచములోని దేశములలో ఎక్కడెక్కడ జమాఅతులు స్థాపించబడినవో అక్కడక్కడ సభలు నిర్వహించబడుచున్నవి. ఖాదియాన్ సభ గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిన ఉద్దేశమే ఈ సభల ఉద్దేశము. దానిని నేనిప్పుడే సంక్షిప్తముగా ప్రస్తావించినాను.

నేడు మనము ఈ ఉద్దేశముతోనే ఇక్కడికి చేరుకున్నచో మనము ఎంతో అదృష్టవంతులము. మనము అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదుము. ఏదో ఒక జాతర అను భావనలో ఇక్కడికి వచ్చినచో లేదా మనలోని ఎవరైనా వచ్చినచో సదుద్దేశము కొరకు ఇక్కడ సమావేశము కాలవలెనని అల్లాహ్ తఆలా మనకు చెప్పగా మనము ఇక్కడ సమావేశమైనాము, కాని సదుద్దేశములను పొందే బదులు ప్రాపంచిక మాటలలో పడిపోయినందున ఇది దురదృష్టమగును. కనుక ఇక్కడికి వచ్చే ప్రతి అహ్మదీ ఈ విషయమును గుర్తుంచుకోవలెను. ఈ మూడు రోజులు ప్రపంచమును పూర్తిగా వీడవలెను, ఆ తరువాత కూడ ఆయా సత్కార్యములను కొనసాగించుటకు ప్రయత్నించే ప్రతిజ్ఞ చేయవలెను. ఈ రోజులలో ఫర్జ్, నఫిల్ ప్రార్థనలతో పాటు దైవస్మరణ కూడ చేయవలెను. దైవ స్మరణతో ఆలోచనలు పవిత్రమగును. అల్లాహ్ తఆలా వైపు దృష్టి కలుగును. మానవుడు దుష్కార్యముల నుండి దూరముండును. ప్రార్థన ఉద్దేశము కూడ ఇదే. దైవ స్మరణ అనివార్య ప్రార్థనల వైపు కూడ శ్రద్ధ కలిగించును. కనుక ఈ విషయమును

ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలెను.

కొన్ని రోజులలో ఇన్ షాఅల్లాహ్ తఆలా హజ్ ప్రార్థన చేయబడును. హజ్ చేయువారిని మూడు విషయముల నుండి దూరముండవలెనని అల్లాహ్ తఆలా తెలిపెను. అందులో మొదటిది **రఫస**. వ్యర్థ ప్రసంగమని దీని అనువాదము ఎలాగూ చేస్తారు. కాని దీని అర్థము దుర్భాషలాడుట, తిట్టుట, అనవసర మాటలు మాట్లాడుట, అసభ్య కథలు వినిపించుట, వృథా మాటలు మాట్లాడుట మొ॥, గుంపులుగా ఏర్పడుట వంటి విషయములన్నియు ఇందులో గలవు. కావున ఇక్కడ వివరముగా అన్ని రకాల వృథా, అనసవర మాటలు మాట్లాడే సమావేశముల నుండి నివారించబడెను. ఇంకా అల్లాహ్ తఆలా ఇట్లనెను. హజ్ రోజులలో దౌర్జన్యమును విడనాడవలెను. అనగా విధేయత, వినమ్రతను పరిధి దాటిపోకూడదు. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించవలెను. మీరు అవలంభించిన సన్మార్గమును కొనసాగించవలెను. దుష్కార్యము వైపు ఆకర్షితులు కాకూడదు. మరల అల్లాహ్ తఆలా ఇట్లనెను. హజ్ రోజులలో అన్నిరకాల పరస్పర వివాదముల నుండి దూరముండవలెను. మన సభలలో కూడ ప్రజలు హజ్‌లో ఏ ఏ దుష్కార్యముల నుండి దూరముండవలెనని అల్లాహ్ తఆలా సూచించెనో ఆయా నియమములను గుర్తుంచుకొని వచ్చినచో అసాధారణ సంస్కరణ సంభవించవచ్చునని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సందర్భమున తెలిపిరి. నిస్సందేహముగా సంస్కరణ కొరకు వారొక యదార్థమైన, సూత్రమును తెలిపిరి. సభకు హజ్ స్థాయి గలదని మనము చెప్పము. సభ ఒక ప్రార్థన కాదు. కాని ఆధ్యాత్మికతలో ప్రగతి చెందుటకు జారీ చేయబడిన శిక్షణ శిబిరం అని తప్పక అనవచ్చును. ఇందులో మనము దుర్భాష, దూషణలు, అసభ్య, వృథా మాటలు మాట్లాడినచో, కథలు వినిపించడం మొదలు పెట్టినచో ఉద్దేశము పూర్తి కాదు. ఇందులో మనము ఈ విషయములన్నిటి నుండి దూరముండవలెను. మనము వృథా మాటలతో దూరమున్నచో, వృథా సంభాషణతో దూరమున్నచో నిశ్చయముగా ఒక ప్రశాంతమైన, శాంతియుత, పుణ్యములను వ్యాపింపజేయు వాతావరణము ఏర్పడును. తద్వారా సభ ఉద్దేశము పూర్తి అగును. అల్లాహ్ తఆలా విధేయతను వీడు పాపము నుండి దూరముండవలెను. మనము పూర్తిగా ధార్మిక ఉద్దేశముతో వచ్చినచో అల్లాహ్ తఆలా విధేయతను అన్ని విధాలా పాటించవలెను.

ఇది సారాంశము. పవిత్ర ఖుర్ఆన్ బోధనను పాటించుచు అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కును కూడ మనము చెల్లించవలెను. ఇతర ఆదేశములను కూడ మనము పాటించవలెను. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాతు వస్సలాం తెలిపిన సభ ఉద్దేశములు కూడ ఈ మూడు విషయముల చుట్టు తిరుగును. మనకు మన సంస్కరణ అవకాశము లభించవలెను. మన మనసు సంస్కరించబడును. మన సోదరులతో ప్రేమానురాగ, సోదరభావ సంబంధము ఏర్పడవలెను. అన్ని రకాల స్వార్థము, వివాదము అంతము కావలెను. ఈ రోజులలో చిన్న చిన్న విషయములో తమ మనసు సంస్కరణ వైపు దృష్టి సారించాలని, తమ సమయము అక్కడిక్కడ వృథా చేసే బదులు సభలో పాల్గొను ఉద్దేశమును పూర్తి చేయుచు అన్ని కార్యక్రమాలను వినవలెనని ఈ సభలో పాల్గొను ప్రతి ఒక్క వ్యక్తి గుర్తుంచుకోవలెను. ఇంకా సభ నిజమైన ప్రయోజనమును పొందుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆలకు వారసులగుటకు, పాత వివాదములు కొనసాగుచున్నచో ఒకరు మరొకరితో ముందుకు వచ్చి కలిసి ఆయా వివాదములను అంతము చేసుకొనుటకు, తమ అహంకారమును ముగించుటకు ప్రయత్నించవలెను.

అల్లాహ్ తఆలా ఇట్లనెను. قَدۡ اَفۡلَحَ الۡمُؤۡمِنُوۡنَ ۔ الَّذِیۡنَ ہُمۡ فِیۡ صَلَاتِہِمۡ خٰشِعُوۡنَ ۔ وَالَّذِیۡنَ ہُمۡ عَنِ اللَّغۡوِ مُعۡرِضُوۡنَ ۔ (అల్ మూమినూన్:2-4) అనగా నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. తమ ప్రార్థన నమాజ్‌లో వినయ విధేయతలు తెలుపువారు. వ్యర్థపు మాటల నుండి విముఖులై యుండువారు. సభ రోజులలో అతి భక్తితో నమాజులు చేయుటలో మాకు ఎంతో ఆనందము కలుగుచున్నదని అనేకులు నాకు వ్రాస్తారు. ఈ ఆనందమును పొందుటకు ప్రతి ఒక్కరు

కృషి చేయవలెను. తద్వారా విజయులయ్యే విశ్వాసులలో వారు చేరుదురు. విజయులగుటకు అల్లాహ్ తఆలా అనేక మార్గములను సూచించెను. రెండవ మార్గము వ్యర్థపు మాటల నుండి దూరముండుట అని అల్లాహ్ తఆలా చెప్పెను. కనుక ఇటు వైపు ప్రతి ఒక్క అహ్మది సభ రోజులలోనే కాక ఇతర రోజులలో కూడ ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. అన్ని రకాల అబద్ధము, అన్ని రకాల పాపము, ప్యాకాట భారము, వృథా మాటలు మాట్లాడుట, నిందలు మోపుట వంటి విషయములన్నియు ఇందులో గలవు. ఈ వృథా విషయముల నుండి దూరముండవలెనని మనకు పదే పదే సూచించిన ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించే అనుగ్రహము మనకు కలిగించినందుకు మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెను.

వృథా విషయముల గురించి తెలుపుచు ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. వ్యర్థపు పనులు, వ్యర్థపు మాటలు, వ్యర్థపు కార్యములు, వ్యర్థపు సహవాసములు, వ్యర్థపు సంబంధములు, వ్యర్థపు ఉద్రేకముల నుండి దూరముండేవారే స్వాతంత్ర్యము పొందిన విశ్వాసులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అన్ని వ్యర్థపు విషయములను సూచించినారు. ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన మొత్తం వ్యర్థపు విషయములు పరస్పరము సంబంధము కలిగియున్నవి. ఒక వ్యర్థపు విషయము మరో వ్యర్థపు విషయము వైపు తీసుకెళ్లును. గ్రహించినచో వ్యర్థపు పనులు, వ్యర్థపు మాటలు, వ్యర్థపు కార్యములు చేయువారు వ్యర్థపు సమావేశములలో కూర్చొందురని తెలియును. కాని సభలో పాల్గొను మనము ఈ రోజులలో ఎటువంటి పవిత్ర పార్పు మనలో కలుగవలెననగా సభ రోజులలోనే కాక తరువాత కూడ మన సహవాసములో కూర్చొనువారు సదా వ్యర్థముల నుండి దూరముండవలెను. ఎటువంటి సమావేశములు జరుగవలెననగా వారి వెంట కూర్చునేవారు ఎన్నడు రద్దు చేయబడకూడదు. అల్లాహ్ తఆలా దృష్టిలో ఆమోదించబడుదురు. మన ప్రవర్తనలు గొప్పగా యుండవలెను. మన సత్యపు ప్రామాణికములు గొప్పగా యుండవలెను. మన ఆచరణాత్మక ఉదాహరణలను చూచి ఇతరులను పవిత్ర మార్పులు చేసుకునేవారిగా అవి మార్చవలెను. మనలను ఉపదేశించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. మన జమాఅత్ గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమనగా నాలుకను వ్యర్థపు మాటల నుండి దూరముంచుకోవలెను. నాలుక మనిషికి తలవాకిలి వంటిది. నాలుకను పవిత్రము చేసుకున్నచో అల్లాహ్ తఆలా మనిషి తలవాకిలో ప్రవేశించును. అల్లాహ్ తఆలా తలవాకిలిలో వచ్చిన తరువాత లోపలికి రావడం ఆశ్చర్యం కాదు. తలవాకిలి ఏమిటి ? తలవాకిలి అనగా ఒక గృహమునకు గల ముఖ్య ద్వారము. అల్లాహ్ తఆలా మీ గృహమునకు సమీపములో వచ్చినచో, మీ ద్వారమునకు చేరినచో లోపలికి రావడం కష్టమేమిటి ? ఆశ్చర్యమేమిటని వారనిరి. వ్యర్థపు మాటల నుండి దూరముండు, సత్ప్రవర్తనలను చూపు, మృదువుగా మాట్లాడువారి సమీపములో అల్లాహ్ తఆలా వచ్చును. ఆ దాసున్ని ఇష్టపడడమే అల్లాహ్ తఆలా గృహములోకి రావడం. అల్లాహ్ తఆలా ఇష్టపడిన వారికి ప్రార్థనలలో ప్రగతి చెందు, పుణ్యములలో ముందుకు వెళ్లుటకు అనుగ్రహించును. కనుక పుణ్యముల నుండి పుణ్యములు జనించును. అల్లాహ్ తఆలా సామీప్య మార్గములు తెరుచుకొనును. అల్లాహ్ తఆలా ప్రీతిని పొంది మనలో పవిత్ర మార్పులు కలిగించుకొనుటకు మనమిక్కడికి వచ్చినాము. ఈ ఉద్దేశము అయినప్పుడు కేవలం ఉపన్యాసములను విని విద్యా ఆనందము పొందినచో మనము మనలో పవిత్ర మార్పులు కలిగించుకోనంత వరకు ఈ ఉద్దేశము నెరవేరదు. ఆచరణాత్మక మార్పుల కొరకు ఒక వైపు ప్రార్థన చేయుచు అల్లాహ్ తఆలా హక్కు చెల్లించినట్లే గొప్ప సద్గుణములు, వ్యర్థముల నుండి దూరముండి ఒకరు మరొకరి హక్కులను కూడ చెల్లించవలెను. కనుక ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా అనుగ్రహమే ఇది. ఎందుకనగా అతడు మన తప్పిదములను కప్పిపుచ్చెను. మన తప్పిదములను బహిర్గతము కానివ్వలేదు. లేనిచో మనలోని ప్రతి ఒక్కరు తమ ఆత్మ పరిశీలన చేసుకున్నచో ఎన్నెన్ని తప్పిదములు,

బలహీనతలు మనలో గలవో తెలియును. ఈ లోపములు జమాఅత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అపనిందకు గురి చేయుటకు కారణము కావచ్చును. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌ను ఉపదేశించుచు మా వారనబడి మమ్ములను అపనిందకు గురి చేయకుమని అనిరి. మన ప్రార్థనల ప్రామాణికములు మంచిగా లేనిచో, మన ప్రవర్తనలు మంచిగా లేనిచో మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అపనిందకు గురి చేయుటకు కారణము అగుదుము. కావున అహ్మదీయులపై ఇదొక పెద్ద బాధ్యత గలదు. మనము ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఉపదేశించుచు ఇట్లనిరి. విశ్వాసమును స్థిరపరచుకొనువారు సత్కార్యములలో ప్రగతి చెందవలెను. ఈ రోజులలో సదా తమ నమాజులలో భక్తి ఏర్పరచుకొనుటకు ప్రయత్నించవలెను. తద్వారా అల్లాహ్ తఆలాతో దృఢమైన సంబంధము ఏర్పడును. మనము ఆధ్యాత్మికంగా ప్రగతి చెందుటయే సభలలో పాల్గొను నిజమైన ఉద్దేశము. పరస్పరము మంచి సంబంధములు, ఒకరు మరొకరి మనోభావాలను దృష్టియందుంచుకోవలెనని సూచించు వారొక సందర్భమున ఇట్లనిరి. మృదువు, మంచితనముతో తమ సంతానముతో వ్యవహరించినట్లే పరస్పరము తమ సోదరులతో వ్యవహరించుము. ఎవరి ప్రవర్తనలు మంచిగా లేవో నా దృష్టిలో వారి విశ్వాసము ప్రమాదములో గలదు. ఎందుకనగా అతనిలో ఒక అహంకార వేరు గలదు. గర్వితుడు ఇతరుల పట్ల నిజమైన సానుభూతిపరుడు కాలేడు. తమ సానుభూతిని కేవలం ముస్లిముల వరకే పరిమితం చేయక ప్రతి ఒక్కరితో చేయుము. అతడు ముస్లిం అయినను లేదా ముస్లిమేతరుడైనను ప్రతి ఒక్కరితో సానుభూతితో వ్యవహరించుము. అల్లాహ్ అందరి పోషకుడు. కేవలం ముస్లిములకు మాత్రమే పోషకుడు కాదు. కాని ముస్లిములతో ప్రత్యేక సానుభూతితో వ్యవహరించుము.

మనలో ఆధ్యాత్మిక మార్పులు కలిగించుకొనుటకు చేయబడిన ఉపదేశములు ఇవి. సభను మనము నిజమైన ప్రయోజనము పొందువారమగునట్లు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులమగునట్లు అల్లాహ్ తఆలా చేయుగాక! (ఆమీన్)

★★★

BOOK POST (PRINTED MATTER)

To,

.........................................................................

.........................................................................

.........................................................................